క్లుప్తంగా

ఘనంగా లక్ష తులసీ దళం, కుంకుమార్చనలు



లక్ష తులసీ దళం, కుంకుమార్చన పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో లక్ష తులసీ దళం, లక్ష కుంకుమార్చన పూజలను అర్చకులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, ఆరాధన, అష్టోత్తర శతమావళి గోత్రనామార్చనతో పాటు భూవరాహ, వేణుగోపాలస్వామి వారికి సాలగ్రామల దండను సమర్పించారు. అనంతరం ఆరగింపు, మంగళశాసనం, పాశుర ఉచ్చరణ, తీర్థప్రగోష్టి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, వికాసతరంగిణి అధ్యక్షురాలు కొత్తా కళావతి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై ప్రచారం



కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు శ్రీనివాస్

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకాలు, గ్యాస్‌పై అందించే సబ్సిడీలు, వైద్యం తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, సర్పంచ్ కమతం కొండలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

కోదాడ : ఆయిల్ పామ్ సాగుతో రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని పతంజలి కంపెనీ ప్రతినిధులు హరీష్, ఫీల్ ఆఫీసర్ సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లులో సాగవుతున్న ఆయిల్ పామ్ తోటలను మేళ్లచెరువు మండలంలోని రేవూరు, వేపలమాధవరం రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ అయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులను కలిసి సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ కూడా అందిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు ఎర్రగొర్ల సురేష్, సాదా నాగేశ్వరరావు, మీగడ సీతయ్య, ఎర్రగొర్ల రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న కోలాట, రంగస్థల కళాకారులు, భక్తులు

హుజూర్‌నగర్ : అయోధ్యలోని శ్రీరామ మందిరంలో శ్రీరాంలల్లా (బాలరాముని) ప్రాణ ప్రతిష్ట సందర్భంగా హుజూర్‌నగర్‌కు వచ్చిన అక్షింతల శోభాయాత్రను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, పెద్దలు, వివిధ ఆలయాల కమిటీల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి మృతి తీరనిలోటు

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన సీపీఐ నాయకుడు పశ్య వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పిచ్చమ్మ పాల్గొన్నారు.

బాధితులు ఫిర్యాదు చేయాలి

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలో శ్రీనివాస చిట్‌ఫండ్ పేరుతో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ మోసం చేసిన బిక్కుమళ్ల నాగహనుమంతరావు బాధితులు ఎవరైనా ఉంటే పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ రాము గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. చిట్టీలు కట్టిన బాధితులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ ఆధారాలతో స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- డీపీఓ యాదయ్య



హుజూర్‌నగర్ : దరఖాస్తు స్వీకరిస్తున్న డీపీఓ యాదయ్య, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



నడిగూడెం : తెల్లబల్లిలో దరఖాస్తు తీసుకుంటున్న అధికారి సతీష్‌కుమార్

హుజూర్‌నగర్ : ప్రజా పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని జిల్లా పంచాయతీ అధికారి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అధికారి యాదయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రజా పాలన సభలను ప్రారంభించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే నెల 6వ తేదీ వరకు వార్డు, గ్రామసభల్లో అర్హులైన వారి వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. అనంతరం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని సభలో చదివి వినిపించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డుల అధికారులు, ఇన్‌చార్జ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన : డీపీఓ

గరిడేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రవేశపెట్టిందని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కట్టవారిగూడెం, మంగాపురం, అబ్బిరెడ్డిగూడెం, వెంకట్రాంపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవితి, ఎంపీడీఓ వనజ, మండల ప్రత్యేక అధికారులు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీఓ మౌలానా, ఏపీఓ సురేష్, సుజాత, సంపత్, సుధాకర్, నరేష్, సాయిబాబా పాల్గొన్నారు.

'ప్రజా పాలన'కు సహకరించాలి : ఆర్డీఓ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం చింతలపాలెం మండలంలోని అడ్లూరులోని ప్రజా పాలన గ్రామ సభను ఆయన సందర్శించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ జగదీశ్వరెడ్డి, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కోదాడలో దరఖాస్తుల స్వీకరణ

కోదాడ : మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల్లో గురువారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. మున్సిపాలిటీలో కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడానికి సూర్యాపేటకు వెళ్లడంతో అధికారులు, సిబ్బంది ఆయా వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

చిలుకూరు : ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు అన్నారు. గురువారం మండలంలోని ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ఉదయం ఆచార్యులగూడెం, జానకీనగర్ గ్రామాల్లో, మధ్యాహ్నం చెన్నారిగూడెం, దూదియాతండా గ్రామాల్లో నిర్వహించారు. జానకీనగర్‌లో కార్యక్రమాన్ని కోదాడ ఆర్డీఓ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కమతం కొండలు, లక్ష్మీనారాయణ, గ్రామ కార్యదర్శులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మునగాల : మండలంలోని మాధవరం, వెంకట్రాంపురం, నర్సింహాపురం, కోదండరామాపురం గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాధవరం, నర్సింహాపురంలో ఎంపీపీ ఎలక బిందు కార్యక్రమాన్ని ప్రారంభించగా, వెంకట్రాంపురంలో వైఎస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య ప్రారంభించారు. ఈ మేరకు అధికారులు ఆయా గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఆర్డీఓ సూర్యనారాయణ, డీఎల్‌పీఓ శ్రీరాములు, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పి.ఆంజనేయులు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులు..

గురువారం మండలంలోని నాలుగు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు ప్రొటోకాల్ పాటించడంలో పూర్తిగా విఫలమయ్యారని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వి.సతీష్‌కుమార్ కోరారు. గురువారం మండల పరిధిలోని తెల్లబల్లి, ఎకలాస్‌ఖాన్‌పేట, రామాపురం గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ హేమామాలిని, ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు, ఏఈఓ సైదా, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఆర్‌ఐ గోపాలకృష్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, దొడ్డి మానస, గుజ్జ అనసూర్యమ్మ, వట్టికూటి చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగార్జునరెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని అమరవరం, అంజలిపురం, బూరుగడ్డ, గోపాలపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డిలతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లావణ్య, సర్పంచులు షేక్ సలీమారంజాన్, శాసనాల నాగసైదయ్య, పత్తిపాటి రమ్యనాగరాజు, సుజాతఅంజిరెడ్డి, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



కోదాడ : భవానీనగర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి



మఠంపల్లి : మాట్లాడుతున్న ఎంపీడీఓ జానకిరాములు



నేరేడుచర్ల : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, తహసీల్దార్ సైదులు

ప్రతీ ఇంటికి కాంగ్రెస్ గ్యారంటీలు

పాలకవీడు : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతీ ఇంటికీ అందుతాయని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. గురువారం మండలంలోని యల్లాపురంలో నిర్వహించిన ప్రజాపాలనను జెడ్పీటీసీ మాళోతు బుజ్జి మోతీలాల్, ప్రత్యేకాధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ దయాకర్, ప్రత్యేకాధికారి శంకర్, ఎస్‌ఐ లింగయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

మోతె : అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి తిరుపతయ్య అన్నారు. గురువారం మండలంలోని కర్కాయలగూడెం, బోడబండ్లగూడెం, అప్పన్నగూడెం, భళ్లుతండా గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించి మట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, తహసీల్దార్ ప్రకాష్‌రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో ప్రజలకు మేలు

కోదాడరూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగుతుందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం మండల పరిధిలోని మంగళితండా, రామలక్ష్మీపురం, అల్వాలపురం, అడ్లూరులో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించి వారు మాట్లాడారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, తహసీల్దార్ సాయిగౌడ్, ఎంపీడీఓ విజయశ్రీ, వైస్ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీఓ పాండురంగన్న, ఏఓ రజిని, ఎస్‌ఐ సాయిప్రశాంత్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జానకిరాములు కోరారు. గురువారం మండలంలోని హనుమంతులగూడెంలో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అదే విధంగా మండలంలోని బాడవాతండాలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ జగన్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్, ఎంపీటీసీ శౌరీనాయక్ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొరెడ్డి రజితాసీతారామిరెడ్డి, గోవిందు నాయక్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేళ్లచెరువు : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ కోరారు. గురువారం మండలంలోని వెంకట్రామాపురం, రామాంజనేయతండా గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కల్పన నాగిరెడ్డి, బాధావత్ పోరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

నేరేడుచర్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్ రెడ్డి పాటు కౌన్సిలర్లు, మండలంలోని మండల తహసీల్దార్ సైదులు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య స్వీకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, షహనాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, ఎంపీఓ విజయకుమారీ, సర్పంచులు ప్రియాంక, మనోజ్, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, ప్రత్యేక అధికారి రాజేశ్వరీ, పంచాయతీ కార్యదర్శులు శివకృష్ణ, వరియానాయక్, బాదే నాగరాజు, కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.



చిలుకూరు : చెన్నారిగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు



హుజూర్‌నగర్‌రూరల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్, ఎంపీపీ, జెడ్పీటీసీ



కోదాడరూరల్ : మంగళితండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సాయిగౌడ్

టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా గుర్వయ్య



గుర్వయ్యకు నియామక పత్రం అందజేస్తున్న చింతా బాబు

నడిగూడెం : మండల కేంద్రంలో టీఎమ్మార్పీఎస్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బండారు గుర్వయ్యను ఎన్నుకున్నారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతా బాబుమాదిగ గుర్వయ్యకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహాం, బొల్లేపొంగు స్వామి, బొడ్డుపల్లి కృష్ణయ్య, బండారు శ్రీనివాస్, కాంపాటి చంద్రశేఖర్, బండారు రాజా, కందుకూరు మధు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

మోతె : మండలంలోని కక్కాయలగూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండూరి సత్యం, మండల యువజన నాయకులు అజిత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ యుగంధర్‌రెడ్డి, కటికం శ్రీను, కొండూరి లక్ష్మీనర్సు, నూకల నర్సిరెడ్డి, నవీన్, శ్రీను పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానానికి వినతి



డీసీఓకు తీర్మాన పత్రం అందజేస్తున్న డైరెక్టర్లు

కోదాడరూరల్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావుపై అవిశ్వాస తీర్మానానికి 10మంది డైరెక్టర్‌లు సంతకాలు చేసి గురువారం డీసీఓ శ్రీధర్‌కు తీర్మాన పత్రం అందజేశారు. ప్రస్తుత చైర్మన్ పాలకవర్గ తీర్మానాలు లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, సంఘాన్ని సక్రమంగా నడపడం లేదని వారు వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెకర్లు శిరంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రావు, కాసాని రమాదేవి, పార్వతి, బొజ్జబాబు, గోబ్రా, శ్రీనివాసరెడ్డి, వెంకటయ్య, శ్రీనివాసరావు ఉన్నారు.

చిమిర్యాల చైర్మన్‌పై...

మండలంలోని చిమిర్యాల పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ సంఘం పరిధిలోని దోరకుంట, నల్లబండగూడెం, చిమిర్యాలకు చెందిన 9మంది డైరెక్టర్‌లు సంతకాలు చేసి గురువారం డీసీఓకు వినతిపత్రం అందజేశారు. వారిలో డైరెక్టర్‌లు గద్దె నరేందర్, పత్తిపాక రామకృష్ణ, కనగాల నరసింహారావు, ముంద్ర నరేష్, యరమల కుమారి, పిల్లి శ్రీను ఉన్నారు.

కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస నోటీసు

- 27మంది కౌన్సిలర్ల సంతకాలతో కలెక్టర్‌కు నోటీసు అందజేత



కలెక్టర్‌కు నోటీసు అందజేస్తున్న కౌన్సిలర్లు

కోదాడ : కోదాడ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్‌పై అవిశ్వాస ముసలం నెలకొంది. చైర్‌పర్సన్‌ను పదవి నుంచి దించడానికి మున్సిపల్ కౌన్సిలర్లు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా గురువారం మున్సిపాలిటీకి చెందిన 27మంది కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో పాటు బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు సైతం చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా సంతకాలు చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కోదాడ మున్సిపాలిటీలో మొత్తం 35మంది కౌన్సిలర్లు ఉండగా వారిలో ఒకరు మృతి చెందారు. 34మందిలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మరో ఐదుగురు తప్ప మిగతా కౌన్సిలర్లు అందరూ సంతకాలు చేసి కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, లక్ష్మీనారాయణరెడ్డి, పాండురంగారావు, వంగవేటి రామారావులతో కలిసి వెళ్లిన కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

27మంది కౌన్సిలర్ల సంతకాలు

మున్సిపాలిటీకి చెందిన చైర్‌పర్సన్ వనపర్తి శిరీషపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి ప్రస్తుతం ఉన్న 34మంది కౌన్సిలర్లలో 27 మంది వరకు సంతకాలు చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీకి మొదట 8మంది కౌన్సిలర్లు ఉండగా ఎన్నికల సమయంలో 10మంది కాంగ్రెస్‌లో చేరారు. సీపీఐ కౌన్సిలర్ ఒక్కరూ కాంగ్రెస్‌కే మద్దతు ఇస్తున్నారు. ఇక మిగిలిన 15 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్లలో మరో ఎనిమిది మంది కౌన్సిలర్లు కూడా చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా, అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సంతకాలు చేసినట్లు సమాచారం.

కుదిరిన ఒప్పందం..

ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్‌కు చెందిన తమ్మర కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సమయంలో పార్టీ ఆమెకు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవకాశం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒప్పుకున్నట్లు సమాచారం. వైస్‌చైర్మన్ పదవిని కాంగ్రెస్‌కు చెందిన ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు ఇవ్వనున్నట్లు సమాచారం.

'నకారా' చేసిన సేవలు చిరస్మరణీయం



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : పెన్షనర్లకు నకారా చేసిన సేవలు చిరస్మరణీయమని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పెన్షనర్లకు ఆరాధ్యుడైన నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెన్షనర్ల సంఘాల కార్యవర్గాలను నాయకులు సత్కరించారు. అనంతరం సీతారామయ్య మాట్లాడారు. పెన్షనర్ల భాగస్వామ్యంతోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్‌రెడ్డి, జిల్లా, నియోజవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

మోతె : తాపీమేస్త్రీలు ఇన్సూరెన్స్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని రాంకో సిమెంట్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ శంకర్ గోపీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో తాపీ మేస్త్రీలకు ఆయన ఇన్సూరెన్స్ కార్డులు అందజేసి మాట్లాడారు. కార్మికులకు ప్రమాదాలు సంభవించినప్పుడు వారి కుటుంబాలను రాంకో సిమెంట్ సంస్థ ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. ప్రమాదం సంభవిస్తే ఆసుపత్రి ఖర్చులకు రూ.25వేలు, మరణిస్తే రూ.లక్ష కుటుంబ సభ్యులకు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో మండల డీలర్ కొత్తూరు గణేష్, ఇంజనీర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



హుజూర్‌నగర్ : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోదాడ : ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మునగాల : ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మునగాల : మండలంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటయ్య, ఎండీ రషీద్, కొమ్ము ఈదారావు, పసుపులేటి రమేష్, మండవ శ్రీనివాస్‌గౌడ్, గంగుల హరిబాబు, కాసర్ల వీరభద్రం, రామరాజు, బుచ్చిపాపయ్య, ఉప్పల జానకిరెడ్డి, శంకర్, శ్రీను పాల్గొన్నారు. అదేవిధంగా కలకోవలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జూకూరి గుర్వయ్య, పనస విజయ్, దొంగరి అప్పారావు, దొంతగాని రవిబాబు, పనస సింహాద్రి, చిర్రా శ్రీనివాస్, తిప్పని వీరయ్య, శంకర్ పాల్గొన్నారు. మండలంలోని ఆకుపాములలో కూడా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

చిలుకూరు : మండలంలోని బేతవోలు, చిలుకూరు గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వట్టికూటి చంద్రకళ నాగయ్య, కొడారు బాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని శ్రీనివాసపురంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం రాజుయాదవ్, గోపాలరావు, అప్పారావు, శేఖర్, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

కోదాడ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, ముత్తవరపు పాండురంగారావు, బషీర్, డేగ శ్రీధర్, బాగ్దాద్, బాజాన్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని యాతవాకిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం వీరయ్య, కీసరి వెంకన్న, బండి వెంకటరెడ్డి, కొత్తూరి సైదయ్య, జక్కుల గురువయ్య, నాగులు, బాలనాగయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని దొండపాడులో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సరాల కొండారెడ్డి, గ్రామ అధ్యక్షుడు సీహెచ్ వెంకయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ డి.కార్తీక్‌యాదవ్, యూత్ అధ్యక్షులు జి.యర్రారెడ్డి, మల్లెల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ నాయకుల త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, దక్షిణ మధ్య రైల్వేబోర్డు మెంబర్ యరగాని నాగన్న, కాంగ్రెస్ నాయకులు సామల శివారెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ కాంగ్రెస్ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి మిఠాయి పంచారు. కార్యక్రమంలో సుంకరి శివరాంయాదవ్, దొంతగాని శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, అజీజ్‌పాషా, జి.వెంకట్రామయ్య, రాజానాయక్, సంపత్ రెడ్డి, జ్ఞానయ్య, ఎం సత్యనారాయణ, సుబ్బరాజు, బెంజిమెన్, వీరబాబు, ముక్కంటి, రామరాజు, చంద్రశేఖర్, రాములు, జ్ఞానయ్య పాల్గొన్నారు.

పోటు శ్రీనివాసరావు జీవితం ఆదర్శనీయం



సంస్మరణ సభలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

మునగాల : సీపీఎం నాయకుడు పోటు శ్రీనివాసరావు జీవితం ఆదర్శనీయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శ్రీనివాసరావు సంస్మరణ సభను గురువారం మండలంలోని కొక్కిరేణిలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత శ్రీనివాసరావు చిత్రపటానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్టగణుపులు ముత్యాలు, జుట్టుకొండ బసవయ్య, చందా చంద్రయ్య, మిట్టగణుపుల ముత్యాలు, ప్రభాకర్, బ్రహ్మం, శంభయ్య, లింగయ్య, హుస్సేన్, సైదులు, సోమయ్య ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

హుజూర్‌నగర్ : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మూడో వార్డులో గల వివిధ కాలనీల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి, మురుగు కాలువల్లో పూడికలు తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి వార్డులో ప్రజలు వారి పరిసర ప్రాంతాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.